క్లుప్తంగా

విత్తనాలు, ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు



విక్రయాలపై దుకాణదారులకు సూచనలిస్తున్న ఏఓ రవిప్రకాష్

కోడుమూరు రూరల్: విత్తనలు, ఎరువులు, పురుగు మందులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఏఓ రవిప్రకాష్ వ్యాపారులను హెచ్చరించారు. శుక్రవారం విత్తనాలు, మందులు, ఎరువుల విక్రయదారులతో కోడుమూరులోని రైతు భరోసా కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ దుకాణాల్లో రైతులకు విక్రయించే ప్రతి వస్తువుకు బిల్లు ఇవ్వాలన్నారు. అలాగే వాటికి సంబంధించిన రికార్డులు కలిగి ఉండాలన్నారు. అనుమతిలేని విత్తనాలు విక్రయించరాదన్నారు. ప్రతి 15రోజులకోసారి స్టాక్ రిపోర్టును దుకాణదారులు మండల వ్యవసాయ శాఖ కార్యాలయానికి పంపాలని సూచించారు. సమావేశంలో ఏఈఓ తస్లీమ్, ఆర్బీకేల సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు



జగనన్న సురక్ష ప్రారంభ కార్యక్రమంలో ఎంపీపీ బొంతల మునెప్ప, అధికారులు

సి.బెళగల్: అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందాలని, ఈ విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంపీపీ బొంతల మునెప్ప చెప్పారు. శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభోత్సవ సందర్భంగా నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్‌లో మండల అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వ ఫలాలు అందరికి అందించాలని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. అధికారులు ఈ కార్యక్రమానికిన పకడ్బందీగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ సందీప్, మండల వైకేపీ ఏపీఎం వెంకటస్వామి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రైతులు ప్రకృతి వ్యవసాయం చేపట్టాలి



ప్రకృతి వ్యవసాయంపై ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

కల్లూరుః రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మరలాలని ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం కల్లూరు మండలం నెరవాడ, లక్ష్మీపురం గ్రామాలలో ర్యాలీ నిర్వహించి ప్రకృతి వ్యవసాయం గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం చేయడం వలన కలిగే లాభాలను రైతులకు వివరించారు. ఘనజీవామృతం, ద్రవజీవామృతం తయారీ విధానం, 20 నుంచి 30రకాల విత్తనాల వాడటం వంటి ప్రయోజనాలను రైతులకు తెలియజేశారు.

నవోదయకు నలుగురు విద్యార్థుల ఎంపిక

కోడుమూరు రూరల్: 2023–24 సంవత్సరానికి జవహర్ నవోదయ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశానికి కోడుమూరుకు చెందిన నలుగురు విద్యార్థులు మౌనిక, మీనాక్షి, శ్రీనిత్య, రీఫత్ ఎంపికయ్యారు. వీరిని స్థానిక శ్రీవాణి నవోదయ కోచింగ్ సెంటర్ నిర్వాహకుడు సుధాకర్ శుక్రవారం అభినందించారు.

ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే చర్యలు

సి.బెళగల్: మండలంలో ఎవరైనా ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఈఓఆర్డీ సందీప్ హెచ్చరించారు. శుక్రవారం ఆయన మండల పరిధిలోని చింతమానుపల్లె గ్రామంలో ప్రభుత్వ స్థల ఆక్రమణపై వచ్చిన స్పందన ఫిర్యాదులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఈఓఆర్డీ గ్రామస్తులతో మాట్లాడుతూ ప్రజా ప్రయోజనాల కోసం గ్రామాల్లో ఉండే ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకోవడం నేరమన్నారు. ప్రభుత్వ స్థలాల పరిరక్షణ ప్రజల బాధ్యత అని తెలిపారు.

ఫ్యాప్టో సదస్సును విజయవంతం చేయండి

కర్నూలు (న్యూటౌన్): జెడ్పీలోని కర్నూలు మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఈ నెల 25వ తేదీన ఉదయం 9గంటలకు నిర్వహిస్తున్న ఫ్యాప్టో విద్యా సదస్సును విజయవంతం చేయాలని ఆప్టా జిల్లా అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రమావత్ సేవాలాల్ నాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

సుంకేసులలో 1. 110 టీఎంసీల నీరు నిల్వ

గూడూరు: సుంకేసుల జలాశయంలో 1.110 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు శుక్రవారం డ్యాం అధికారులు తెలిపారు. కర్నూలు నగర వాసులకు తాగునీటి కోసం కేసీ కాల్వకు 104 క్యూసెక్కుల నీటిని విడుదల చేశామన్నారు.

సిద్ధమైన సెంట్రల్ లైబ్రరీ

- రాయలసీమ విశ్వవిద్యాలయంలో రూ.8.45 కోట్లతో నిర్మాణం
- రూ.2.5 కోట్లతో మౌలిక వసతులు కల్పన
- విద్యార్థులకు అందుబాటులోకి రానున్న వేలది పుస్తకాలు
- ఒకేసారి 400 మంది చదువుకునేలా సదుపాయం
- వచ్చే నెలలో ప్రారంభానికి వర్సిటీ అధికారులు కసరత్తు



ఆర్‌యూలో నూతనంగా నిర్మించిన డాక్టర్ బీఆర్.అంబేద్కర్ గ్రంథాలయ భవనం,



లైబ్రరీ లోపల ఏర్పాటు చేసిన బుక్ స్టాక్ ర్యాక్‌లు

కర్నూలు(న్యూసిటీ): రాయలసీమ విశ్వవిద్యాలయంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సెంటర్ లైబ్రరీ ప్రారంభానికి సిద్ధమవుతోంది. రూ.8.45 కోట్లతో నాలుగు అంతస్తుల్లో నిర్మించిన ఈ భవనంలో రూ. 2.5 కోట్లతో అత్యాధునిక సదుపాయాలు కల్పించారు. జూలైలో ఈ కొత్త గ్రంథాలయాన్ని ప్రారంభించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని యూవర్సిటీ యంత్రాంగం కసరత్తు చేస్తోంది.

అందుబాటులోకి 42 వేలు పుస్తకాలు :

డాక్టర్ బీఆర్.అంబేద్కర్ సెంటర్ లైబరీలో 42 వేల పుస్తకాలు విద్యార్థులకు అందుబాటులోకి రానున్నాయి. టైటిల్ బుక్స్ 12వేలు, నేషనల్, ఇంటర్ నేషనల్ జర్నల్స్ 19 ఉన్నాయి. అలాగే న్యూస్ పేపర్స్ 14, తెలుగు, ఇంగ్లిషు మ్యాగజైన్స్ మరో 18 ఉన్నాయి. ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి 6 వేల పుస్తకాలు ఉన్నాయి. యూనివర్సిటీలో దాదాపు 2 వేల మంది విద్యార్థులు ఉన్నారు. కొత్త గ్రంథాలయంలో ఒకేసారి 400 మంది విద్యార్థులు చదువుకోవచ్చు. లైబ్రరీలో ఆన్‌లైన్ పుస్తకాలు, ఇంటర్ నెట్, వైఫై సౌకర్యంతో పాటు ప్రతి సెక్షన్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. నేషనల్ డిజిటల్ లైబ్రరీ (ఎన్‌డీఎల్)లో విద్యార్థులు మెయిల్ ఓపెన్ చేయగానే వారికి కావాల్సిన పుస్తకాలు, సమాచారం వస్తుంది.

సీమ జిల్లాలోనే అతిపెద్ద లైబ్రరీ

రాయలసీమ జిల్లాల్లోని పలు వర్సిటీల్లో గ్రంథాలయాలు ఉన్నాయి. అయితే, ఆర్‌యూలో కొత్తగా నిర్మించిన గ్రంథాలయ భవనం అతి పెద్దది. ఏకంగా నాలుగు అంతస్తులతో దీనిని నిర్మించారు.

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానమైన ఆర్‌ఎఫ్ఐడీ టెక్నాలజీని తిరుపతి ఐఐటీ తరువాత ఇక్కడే ఏర్పాటు చేశారు. ఈ గ్రంథాలయంలో కొత్తగా సోల్ సాఫ్ట్‌వేర్ ఉపయోగించనున్నారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో పెద్ద సెమినార్ హాల్ ఉండడంతో ఎక్కువ మంది విద్యార్థులు కూర్చొని ఆడియో, వీడియో విజువల్స్ చూడవచ్చు. సెంట్రల్ ఏసీ సదుపాయం ఉంది.

8 సెక్షన్లు

విద్యార్థులు చదువుకోడానికి లైబ్రరీలో ఎనిమిది సెక్షన్లు ఏర్పాటు చేశారు. 1.సర్క్యులేషన్ 2.ఆక్యూజేషన్ 3.ప్రాసీసింగ్, 4.పీరియాడికల్ 5.డిజిటల్ 6.రెఫరెన్స్ 7.బ్యాక్ వాల్యూమ్ డిజిటెక్షన్ 8.స్టాక్ ఏరియా సెక్షన్లు ఉన్నాయి. అలాగే సర్వీసు సెక్షన్‌లో విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపకులు, చదువుకోవడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు.



రీడింగ్ హాల్

మాకు ఎంతో ఉపయోగం



అధ్యాపకులు చెప్పిన పాఠ్యాంశాల్లో ఏవైనా అర్థం కాకపోయినా, అదనపు సమాచారం కావాలన్నా లైబ్రరీలో లభిస్తుంది. కొత్త గ్రంథాలయాన్ని ఆధునిక సదుపాయాలతో ఏర్పాటు చేయడంతో ఈ –పుస్తకాలు, మ్యాగజైన్లు, ఈ– జర్నల్స్, న్యూస్ పేపర్లు అందుబాటులో ఉంటాయి. ఎక్కువ సమయం చదువుకోవడానికి కేటాయించవచ్చు. పోటీ పరీక్షల్లో రాణించేందుకు ఈ లైబ్రరీ మాకు ఎంతో ఉపయోగపడుతుంది. – ఎస్.ఏథేర్‌రాణి, ఎంఎస్సీ, జువాలాజీ, మెదటి సంవత్సరం

పుస్తకాలతో స్నేహం చేయాలి



వర్సిటీకి డాక్టర్ బీఆర్.అంబేద్కర్ సెంట్రల్ గ్రంథాలయం గుండె వంటిది. విద్యార్థులు, పరిశోధకులు ఈ గ్రంథాలయాన్ని వినియోగించుకుని ప్రతిభావంతులుగా తయారు కావాలి. ప్రతి విద్యార్థి పోటీ పరీక్షలకు సిద్ధమై ఉద్యోగాలు సాధించాలి. ఖాళీ సమయంలో గ్రంథాలయంలో పుస్తకాలతో స్నేహం చేయడం అలవాటు చేసుకోవాలి. కొత్త లైబ్రరీని త్వరలోనే ప్రారంభించి విద్యార్థులకు అందుబాటులోకి తెస్తాం. – ఎ.ఆనందరావు, ఉపకులపతి, రాయలసీమ విశ్వవిద్యాలయం

జగనన్న సురక్షను విజయవంతం చేయాలి

గూడూరు రూరల్: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని ఎంపీడీఓ మాధవీలత పేర్కొన్నారు. కె.నాగలాపురంలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమంపై వలంటీర్లు, ఉద్యోగులతో ఆమె చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హత ఉన్నా అందని వారిని ఇంటింటికి తిరిగి గుర్తించాలన్నారు. ఇందుకు మండల వ్యాప్తంగా తొమ్మిది టీంలను ఏర్పాటు చేశామని జులై 1న పెంచికలపాడు, 6న కె.నాగలాపురం, 7న ఆర్.ఖానాపురం, 11న గుడిపాడు, 13న జూలకల్, 15న బూడిదపాడు, 18న మునగాల, 20న చనుగొండ్ల–1 మరియు 2 సచివాలయాల పరిధిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని, ఈ కార్యక్రమంపై వలంటీర్లు, ఉద్యోగులు, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు.

జగనన్న సురక్షపై అవగాహన

సి.బెళగల్: జగనన్న సురక్ష కార్యక్రమంపై గ్రామ సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లకు అధికారులు అవగాహన కల్పించారు. శుక్రవారం మండల పరిధిలోని సంగాల గ్రామంలో సర్పంచ్ హనుమంతు అధ్యక్షతన, కంబదహాల్ గ్రామంలో గ్రామ పెద్దల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది.

నాడు-నేడు పనులను వేగవంతం చేయండి



నాడు-నేడు పనులపై ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో చర్చిస్తున్న అధికారులు

కోడుమూరు: మన బడి నాడు–నేడు పనులను వేగవంతం చేయాలని మండల అధికారులు ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు ఆదేశించారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న పనులపై ఎంపీడీఓ చంద్రశేఖర్, ఎంఈఓ శరభయ్య, ఏపీఈడబ్లూడీసీ ఈఈ లక్ష్మీనారాయణ, ఏఈ రఘు శుక్రవారం కోడుమూరు బాలికల హైస్కూల్‌లో ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈఈ మాట్లాడుతూ మొదటి విడతలో నిలిచిపోయిన పనులకు కొత్తగా అంచనాలు వేసి ఇవ్వాలని, రెండవ విడత కింద మంజూరైన పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రతి పనిలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. పూర్తయిన పని వివరాలను యాప్‌లో నమోదు చేయాలని ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు ఈఈ సూచించారు.

డ్రమ్ముల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలి



డ్రమ్ములో నీటిని పరిశీలిస్తున్న వైద్యాధికారులు

కల్లూరు: డ్రమ్ములు, తొట్లు, గచ్చుల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి డాక్టర్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం కల్లూరు మండలం ఉలిందకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో జరుగుతున్న డ్రైడే–ఫ్రైడే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఎన్ఎమ్‌లు, ఆశా కార్యకర్తలు గ్రామాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునేల ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. నీరు నిల్వలేకుండా ఉంచితే దోమలను, వాటి లార్వాల పెరుగుదలను అరికటవచ్చునన్నారు. ఎవరైన జ్వర లక్షణాలు కలిగిన ఉన్నట్లయితే పరీక్షలు చేసి తగు చికిత్సలు అందించాలని సూచించారు. ఎఎన్ఎమ్‌లు తమ పరిధిలోని అర్హులైన చిన్నపిల్లలందరికీ సమయానుసారంగా వ్యాక్సిన్‌లు ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ నవీన్, జిల్లా కమ్యూనిటీ మొబిలైజర్ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

సమన్వయంతోనే ఎయిడ్స్ నివారణ సాధ్యం

కర్నూలు(హాస్పిటల్): అందరూ సమన్వయంతో పని చేస్తేనే ఎయిడ్స్ నివారణ సాధ్యమవుతుందని రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సంయుక్త సంచాలకులు డాక్టర్ కామేశ్వరప్రసాద్ అన్నారు. శుక్రవారం ఆయన కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని ఐసీటీసీ, పీపీటీసీటీ, ఎస్ఆర్ఎల్ అండ్ ఏఆర్‌టీ సెంటర్‌ను పరిశీలించారు. హెచ్ఐవీ పరీక్షలు చేసే కేంద్రాలను, గర్భిణులకు, హెచ్ఐవీ బాధితులకు అందిస్తున్న కౌన్సెలింగ్, మందులు, వ్యాక్సిన్, రక్తపరీక్షలు, కావాల్సిన పరికరాలు, సరఫరాపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హెచ్ఐవీ బాధితులకు అవసరమైన అన్ని రక్త పరీక్షలు చేయాలని సూచించారు. గర్భిణులకు ప్రత్యేక కౌన్సిలింగ్ చేయాలని, టీబీ, చిన్నపిల్లలకు కావాల్సిన అన్ని సదుపాయాలు ఇవ్వాలని చెప్పారు. అన్ని కేసులకు సంబంధించి అన్ని రకాల రిపోర్ట్స్ తనిఖీ చేశారు. ప్రతిరోజు అందరూ ఆన్‌లైన్ ద్వారా రిపోర్ట్స్ పంపాలని ఆదేశించారు. అనంతరం ఆయన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జి. నరేంద్రనాథ్ రెడ్డిని కలిసి వివరాలు తెలుసుకున్నారు. ఆయ న వెంట జిల్లా ఎయిడ్స్, లెప్రసి, టీబీ అధికారి డాక్టర్ ఎల్. భాస్కర్, జిల్లా మేనేజర్ అలీ హైదర్, దేవి శంకర్‌గౌడ్, రాష్ట్ర కార్యాలయం నుంచి సుకుమార్ ఉన్నారు.

మెరుగైన వైద్యం అందించాలి



బాధితుడితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

- అతిసార బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే కాటసాని

ఓర్వకల్లు:అతిసార వ్యాధితో చికిత్స పొందుతున్న బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి వైద్యులను ఆదేశించారు. మండల కేంద్రం ఓర్వకల్లు గ్రామంలో రెండు రోజుల క్రితం అతిసార వ్యాధితో స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని శుక్రవారం పరామర్శించారు. బాధితుల ఆరోగ్య పరిస్థితులను వైద్యాధికారిణి డాక్టర్ మంజులను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అతిసార సోకడానికి గల కారణాలు, కలుషిత ఆహారం ఎక్కడ తిన్నారు?... ఏమైన తాగునీరు కలుషితం అయ్యిందా? అని వైద్యులను విచారించారు. గ్రామంలోని అన్ని నీటి ట్యాంకులు, మినరల్ వాటర్ ప్లాంట్లతో పాటు, బాధితుల ఇళ్లల్లోని తాగునీటి నమూనాలు సేకరించి పరీక్షలు చేయించామని, ఎలాంటి కలుషితం కాలేదని అధికారులు నిర్ధారించినట్లు సర్పంచ్ అనూష తెలిపారు. ఇటీవల గ్రామంలో జరిగిన సుంకులాపరమేశ్వరి అమ్మవారి ఉత్సవాలలో పంపిణీ చేసిన ప్రసాదం తీసుకున్న వారందరు అతిసార బారిన పడినట్లు అభిప్రాయపడ్డారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో గ్రామ దేవతల ఉత్సవాలు నిర్వహించే సమయంలో కొన్ని కట్టుబాట్లను పాటించాలని సూచించారు. ఉత్సవాలు, జాతరలు, దేవరలు నిర్వహించే సమయంలో అధికారుల నుంచి తప్పనిసరిగా అనుమతులు తీసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శివప్రసాద్‌రెడ్డి, ఎంపీడీఓ శివనాగప్రసాద్, ఎంపీపీ తిప్పన్న, జడ్పీటీసీ సభ్యులు రంగనాథ్‌గౌడు, సర్పంచు తోట అనూష, సింగిల్ విండో చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, స్థానిక నాయకులు శంకర్‌రెడ్డి, మీనిగ చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలు

- కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్



లబ్ధిదారురాలకు సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్

కర్నూలు (న్యూటౌన్): సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబానికి లబ్ధి చూకూరిందని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ తెలిపారు. కర్నూలు మండలం ఆర్ కొంతలపాడు గ్రామంలో శుక్రవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యేకు తిలకందిద్ది హారతిపట్టిన మహిళలు బంతిపూలు చల్లుతూ గ్రామంలోకి ఆహ్వానించారు. అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. అదేవిధంగా ప్రజలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుంచి వర్తించిన సంక్షేమ పథకాల వివరాల బుక్‌లెట్‌లను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన ప్రతిఒక్కరికి లబ్ధి చేకూరిందన్నారు. 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లిన తమకు ప్రజల ముఖాల్లో సంతోషం కనిపిస్తోందన్నారు. ఈసారి కూడా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని గుర్తు చేశారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలను ఎమ్మెల్యే పరిశీలించారు. ఉన్నత స్థాయి ఉద్యోగాలే లక్ష్యంగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. 'జగనన్న గోరుముద్ద' పథకం అమలును ఉపాధ్యాయులను అడిగి తెలుసుకుని పరిశీలించారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల్లోని పేదల అభ్యున్నతికి సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జనరంజక పాలన సాగిస్తున్నారని అన్నారు. ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధికి అహర్నిశలు పాటు పడుతున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు అండగా నిలవాలని అన్నారు. 2024 ఎన్నికల్లో టీడీపీ అధినేత చంద్రబాబుకు గుడ్‌బాయ్ చెప్పి జగన్ నాయకత్వంలోని సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో కర్నూలు మండల జెడ్పీటీసీ ప్రసన్నకుమార్, మాజీ మండల ఉపాధ్యక్షులు వాసు, మాజీ సర్పంచ్ దుబ్బన్న, ఉల్చాల సర్పంచ్ విద్యాసాగర్, సచివాలయ కన్వీనర్లు మద్దిలేటి, మధు, ఏపీఓ మధుబాబు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

నేడు ఆర్ కొంతలపాడులో 'గడప గడపకు మన ప్రభుత్వం'

కర్నూలు (న్యూటౌన్): కర్నూలు మండలం ఆర్ కొంతలపాడు గ్రామంలో ఈ నెల 24వ తేదీ శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కర్నూలు ఎంపీడీఓ కేపీ అజాంఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ హాజరవుతారని పేర్కొన్నారు. మండల పరిధిలోని అన్ని శాఖల అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తప్పకుండా హాజరు కావాలని కోరారు.

జగనన్న సురక్షను విజయవంతం చేద్దాం

కల్లూరు: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని మండల ప్రత్యేక అధికారి(సెట్కూరు సీఈఓ) రమణ, ఎంపీడీఓ జీవీ రమణమూర్తి అన్నారు. శుక్రవారం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి క్యాంపు కార్యాలయం తాడేపల్లిలో లాంఛనంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని కల్లూరు మండల పరిషత్ సమావేశ భవనంలో మండల స్థాయి అధికారులు, జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి, ఎంపీటీసీలు, పంచాయతీ సిబ్బంది వీక్షించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ అర్హులై ఉండి సంక్షేమ పథకాలు రాని వారిని గుర్తించి మంజూరు అయ్యేల చర్యలు తీసుకుంటామన్నారు. జూలై 1 నుంచి మండల స్థాయి అధికారులు రెండు బృందాలుగా ఏర్పడి క్షేత్ర పర్యటన చేసి ఎక్కడ సమస్యలను అక్కడనే పరిష్కరిస్తామన్నారు.

గ్రామాలను అభివృద్ధి చేద్దాం



మాట్లాడుతున్న ఎంపీపీ సునీతమ్మ

గూడూరు: పూర్తి స్థాయి మౌలిక సదుపాయాలతో గ్రామాలను అభివృద్ధి చేద్దామని ఎంపీపీ సునీతమ్మ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆమె అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఊర్లలో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, వాటిని అధికారులు గుర్తించి పరిష్కరించాలన్నారు. తహసీల్దార్ శివశంకర్ నాయక్ మాట్లాడుతూ భూ రీ సర్వేకు రైతులు సహకరించాలన్నారు. ఏదైనా అన్యాయం జరిగినట్లు భావిస్తే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఎంపీడీఓ మాధవీలత మాట్లాడుతూ జూలై 1 నుంచి మండలంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తామని ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అర్హత ఉండి ప్రభుత్వ పథకాలు అందని వారికి ప్రస్తుతం అవకాశం వస్తుందన్నారు. విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస నాయక్ మాట్లాడుతూ జగనన్న హౌసింగ్ కాలనీలకు విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు. హెల్త్ ఎడ్యుకేటర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం అయినందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యవసాయాధికారి శ్రీవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు ఎరువులు, విత్తనాలు కొనే సమయంలో రసీదులు పొందాలని సూచించారు. ఎంఈఓ సునీలమ్మ మాట్లాడుతూ మండలంలో 32 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 5,517 మంది విద్యార్థులకు జగనన్న కిట్లు అందించామన్నారు. వైస్ ఎంపీపీ రాజమ్మ మాట్లాడుతూ కె.నాగులాపురంలో పొదుపు మహిళల డబ్బులు స్వాహా చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో పీఆర్ ఏఈ గోపాల్‌రావ్, మండల కో ఆప్షన్ మెంబర్ దౌల, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్తును అందించడమే లక్ష్యం



సబ్ స్టేషన్‌లో రైతులతో సమావేశమైన అధికారులు

గడివేముల: సాగుకు నాణ్యమైన విద్యుత్తును అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జెడ్పీటీసీ సభ్యుడు ఆర్‌బీ చంద్రశేఖరరెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్‌లో రైతులతో కలిసి అడ్వైజర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రైతులకు సకాలంలో విద్యుత్ అందజేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురయ్యారన్నారు. ఆయా గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఉంటే రాతపూర్వకంగా అర్జీలు అందించాలన్నారు. నంద్యాల డిప్యూటీ ఇంజినీర్ సతీష్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోసం కృషి చేస్తుందన్నారు. రైతులకు అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్లను నిర్ణీత సమయంలో అందజేస్తాన్నారు. సోమాపురం గ్రామంలో ఇళ్లపై ఉన్న విద్యుత్ వైర్లను మార్చాలని రైతులు కోరారు. కార్యక్రమంలో ఏఈ రవికుమార్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం



మృతి చెందిన రమేష్

పాణ్యం: కర్నూలు – చిత్తూరు జాతీయ రహదారిపై పాణ్యం సమీపంలో శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు దుర్మరణం చెందగా, మరో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఎస్ఐ సుధాకర్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. కర్నూలు మద్దూరు నగర్‌కు చెందిన యు. రామచంద్రుడు కుమారుడు రమేష్, అతని స్నేహితుడు సుభాన్ నంద్యాల నుంచి కర్నూలుకు బైక్‌పై బయలుదేరారు. పాణ్యం సమీపంలోని ఎస్సార్బీసీ కాల్వ వద్ద నిలిచి ఉన్న లారీని వెనుక నుంచి ఢీకొనడంతో ఇద్దరికి గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రమేష్ పరిస్థితి విషమంగా ఉండటంతో స్థానిక శాంతిరాం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. సుభాన్‌కు చికిత్స అందిస్తున్నారు. రోడ్డు ప్రమాదంతో ట్రాఫిక్ నిలిచిపోగా హైవే పెట్రోల్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని వాహనాలు వెళ్లేలా చర్యలు తీసుకున్నారు.

ఈరోజు

కోనా వేంకటేశ్వరుడికి ప్రత్యేక పూజలు

సి.బెళగల్: క్రిష్ణదొడ్డి గ్రామ కొండపై వెలసిన శ్రీ కోనా వెంకటేశ్వర స్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. స్వామి బ్రహ్మోత్సవాలు ముగిసి మూడు నెలలు అవుతున్న సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు నిర్వహిస్తామని గ్రామ పెద్దలు తెలిపారు. భక్తులకు స్వామివారి ప్రసాదం పంపిణీతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

మెనూ పాటించాలి

గూడూరు రూరల్: ప్రతి పాఠశాలలో మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని ఎంఈఓ సునీలమ్మ పేర్కొన్నారు. కె.నాగలాపురంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న ప్రతి ప్రభుత్వ పాఠశాలకు జగనన్న విద్యా కానుక కింద పుస్తకాలు, యూనిఫాం, బూట్లు, తదితరవి ఇప్పటికే అందించడం జరిగిందన్నారు. మధాహ్న భోజనంలో నాణ్యతా లోపాలు లేకుండా చూసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు.

ప్రతి గడపకు వెళ్లాలి..

పాణ్యం: ప్రభుత్వం ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్గించేందుకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందనిని ఎంపీపీ ఉసేనీబీ, తహసీల్దార్ మల్లికార్జునరెడ్డి, ఎంపీడీఓ దస్తగిరి తెలిపారు. శుక్రవారం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి క్యాంపు కార్యాలయం తాడేపల్లెలో లాంఛనంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాణ్యం సచివాలయం–4 నుంచి వైస్ ఎంపీపీలు వెంకటేశ్వర్లు, పార్వమ్మ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లతో కలిసి వారు వీక్షించారు. అనంతరం అధికారులు జగనన్న సురక్ష కార్యక్రమంపై చర్చించారు. వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి సంక్షేమపంపై ఆరా తీయాలన్నారు. సంక్షేమ పథకాలు అందని అర్హులను గుర్తించి న్యాయం చేయాలని తెలిపారు.